జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 22 | మార్చి | 2025 ◆ పేజీలు : 9



# కరీంనగర్ విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి .



**కరీంనగర్ బ్యూరో, మార్చి 21, (ప్రజాజ్యోతి ):** నిరంతర సాధన తో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో అంబేద్కర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్, ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని స్విమ్మింగ్ పూల్ ఆధునికరించారు. క్రీడా పాఠశాలలో

మిగతా 2 లో...





# మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలి...

- రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్
- ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు దృష్టి సారించాలి
- ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ

**జగిత్యాల, మార్చి 21, ప్రజాజ్యోతి:** మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించిన అభ్యర్థులకు క్రమబద్ధికరణ మంజూరు పత్రాలు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వస్తున్న నూతన లేఔట్ క్రమబద్ధికరణ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హత గల దరఖాస్తుల క్రమబదీకరణ చేపట్టాలని అన్నారు. రాబోయే వారం రోజులలో జిల్లాల్లో 100% ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ప్రోసిడింగ్స్ జారీ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణాలు, నగరాల్లో ఎల్ఆర్ఎస్ చెల్లింపులు, మార్చి 31 లోపు కడితే వచ్చే 25% రాయితీ పై ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలించి అర్హత గల వారికి ఫీజు చెల్లింపు నోటీసులు జారీ చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలన ఇరిగేషన్ నుంచి ఎన్.ఓ.సి జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో

మిగతా 2 లో...



# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ఆర్.బి.ఎస్.కే లు వేసవి కాలంలో అంగన్వాడి కేంద్రాలలో పర్యటించాలి
- ఏప్రిల్ నెలలో బీ.పి, మధుమేహం వ్యాధిగ్రస్తులకు జీవన విధానం మార్పు పై అవగాహన కల్పన
- టి-హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చర్యలు
- వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్.

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 21, (ప్రజాజ్యోతి):** జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...

# రెనే హాస్పిటల్ లో చర్మ,కాస్మొటిక్ వైద్య సేవలు ప్రారంభం..



**కరీంనగర్ బ్యూరో, మార్చి 21, (ప్రజాజ్యోతి ):** శుక్రవారం నగరంలోని స్థానిక రెనే హాస్పిటల్లో హైదరాబాద్ కి చెందిన డా. రీతూ రావు చే చర్మ, కాస్మొటిక్ వైద్య సేవల విభాగాన్ని సీనియర్ ఇన్ఫర్టిలిటీ వైద్యురాలు, రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ నేడు చాలా మంది

మిగతా 2 లో...

బడ్జెట్ లో రూ.800 కోట్లు కరీంనగర్ కు కేటాయిస్తే

# గంగులకు కళ్లు కనిపిస్తలేవా..?

- గంగులా..నువ్వు బద్దలు కొట్టాల్సింది రెగ్యులేటరీ గేట్లను కాదు కేసీఆర్ ఫామ్ హౌస్ గేట్లను..
- లక్షల కోట్ల అప్పులకు కారణమైన మీరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తారా..?
- వాస్తవాలు వక్రీకరించి మాట్లాడితే పుట్టగతులుండవు
- ప్రభుత్వాన్ని బదనాం చేయడం పైనే బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ధ్యాస
- జిల్లా సమగ్రాభివృద్ధికి మంత్రులు,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మేమంతా కలిసి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నాము
- బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ల సంక్షేమం కోసం బడ్జెట్లో 75 వేల కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింకు చొక్కాలకే పథకాలు వర్తించాయి, కాంగ్రెస్ ప్రభుత్వం పార దర్శకత పాటిస్తుంది
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్



2 లో...

# మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలి...

(మొదటి పేజీ తరువాయి...)

పాటు ప్రో – రాటా ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా ,మండలం ,గ్రామం, సర్వే నెంబర్



విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయ ,విక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ మదన్ మోహన్ టి పి ఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ విద్యార్థులు క్రీడల్లో రాణించాలి...

(మొదటి పేజీ తరువాయి...)

యోగా కేంద్రం నిర్మించారు. జిమ్నాస్టిక్స్, యోగ, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చారు. క్రీడాకారులకు వసతులు, సౌకర్యాలు కల్పించారు. ఆధునికరించిన తర్వాత స్విమ్మింగ్ పూల్, క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇక్కడ సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ వద్ద ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటాలని సూచించారు. స్పోర్ట్స్ స్కూల్ వద్ద విద్యార్థుల కోసం ఎటువంటి సౌకర్యాలు అవసరం ఉన్నా సమకూర్చాలని ఆదేశించారు. యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకొని క్రీడా రంగంలో మరింత రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రాంతీయ పాఠశాల విద్యార్థుల అథ్లెటిక్స్, యోగ, జూడో, జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి



(మొదటి పేజీ తరువాయి...)

కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, క్షయ శిబిరం ,ఎన్.సి.డి సర్వే చాలా బాగా జరిగిందని కలెక్టర్ అభినందించారు. గత 2 సంవత్సరాలుగా టీబి కేసులు నమోదు కాని గ్రామాలలో కూడా పర్యటించి టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టిబి రహిత గ్రామాలను ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు.క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తించేందుకు చేపట్టిన సర్వే విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎన్.సి.డే సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి, మధు మేహం వ్యాధిగ్రస్తులకు ఏప్రిల్ నెలలో జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉన్న నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే బృందాలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తూ అక్కడి పిల్లల ఎదుగుదలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వేసవి కాలంలో వడ గాల్పుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వడదెబ్బకు ప్రజలు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ప్రచారం చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వైద్య శాఖ అధికారులు స్థానిక మున్సిపల్ గ్రామపంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అందే పాలాటివ్ కేర్ సేవలను అవసరమైన రోగులు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 6 గంటల 20 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరీక్ష నమూనాలు టీ–హబ్ కు త్వరగా చేరుకునేలా రవాణా వ్యవస్థ రీ ఆర్గనైజ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో దాదాపు ఎనిమిది వందల కోట్లు కరీంనగర్ కు కేటాయిస్తే గంగులకు కళ్లు కనిపిస్తలేవా?

**కరీంనగర్ బ్యూరో, మార్చ్ 21, (ప్రజాజ్యోతి):** బడ్జెట్ లో కరీంనగర్ కు దాదాపు ఎనిమిది వందల కోట్లు కేటాయించినా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కరీంనగర్ కు గుండు సున్నా అని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.శుక్రవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కు 179 కోట్లు,శాతవాహన యూనివర్సిటీకి 35 కోట్లు,వరంగల్ కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్స్ కు 41 కోట్లు శ్రీపాద ఎల్లంపల్లి మరియు శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ కు 548 కోట్లు కేటాయించడం జరిగిందని మానేర్ రివర్ ఫ్రంట్ కు గతంలో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు కాలేదని అందుకే కేటాయించలేదని గంగుల కమలాకర్ కళ్లున్న కబోదిలాగా మాట్లాడుతున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు.కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీళ్లిచ్చే విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని గతంలో తాగునీటికి సాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడ్డప్పుడు మేము ధర్నాలు చేసినా పట్టించుకోలేదని కరీంనగర్ లో త్రాగు నీటికి ఇబ్బంది కలిగి పంప్ హౌస్ లో బూస్టర్లకు కూడా నీళ్లు అందని పరిస్థితి ఉంటే మున్సిపల్ ముందు ధర్నాలు చేశామని ఆరోజు పట్టించుకోని గంగుల ఇప్పుడు ఆ అవసరం ఏర్పడకున్నా విమర్శించడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్మార్ట్ సిటీ పనులలో అవినీతి,కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన నెలకే అప్రోచ్ రోడ్డు కుంగడం,కేబుల్ బ్రిడ్జి కి ఆరు కోట్లతో పెట్టిన డైనమిక్ లైట్లు పనిచేయకపోవడం,సుందరీకరణ పేరుతో కోట్లు ఖర్చు చేయడం ఇవన్నీ మీవల్లే సాధ్యమైందని నరేందర్ రెడ్డి దుయ్యబట్టారు.గతంలో పింకు చొక్కా వాళ్ళకే బిసి బంధు,దళిత బంధు ఇచ్చారని ఇప్పుడు రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి మంత్రులు శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్, కాంరెడ్డి రాంరెడ్డి, స్వామి గౌడ్, దన్న సింగ్, ఆర్ష మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, దండి రవీందర్,కీర్తి కుమార్, పెద్దిగారి తిరుపతి, మామిడి సత్యనారాయణ రెడ్డి, అనిల్ కుమార్, హనీఫ్, సాయిరాం, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రెనే హాస్పిటల్ లో చర్మ,కాస్మొటిక్ వైద్య సేవలు ప్రారంభం..



(మొదటి పేజీ తరువాయి...)

ఎదుర్కొంటున్న కాస్మొటిక్,చర్మ సమస్యలకు హైదరాబాద్ కి వెళ్ళాల్సి వస్తుందని, ఎక్కువ ఖర్చుతో కూడుకున్న ఈ వైద్యాన్ని అందరికీ అందుబాటు లోకి తక్కువ ఖర్చులో అందించే విధంగా సామాన్యులకు కూడా అసమాన వైద్యం అన్న రెనే హాస్పిటల్ ఉద్దేశ్యంలో భాగంగా హైదరాబాద్ కి చెందిన డా.రీతూ రావుచే వైద్య సేవలు మన రెనే హాస్పిటల్లో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సదవకాశాన్ని ఉమ్మడి తెలంగాణా ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు . కాస్మోడర్మటాలజిస్ట్ డా.రీతూ రావు మాట్లాడుతూ నేడు ఎంతో మంది చిన్న వయసులోనే కాస్మొటిక్ సమస్యలు అంటే జుట్టు రాలిపోవడం, బట్టతల రావడం, పలు రకాల చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని వారు హైదరాబాద్ లాంటి పట్టణాలకు వచ్చి వైద్యం చేయించుకునే సమయం, స్థోమత లేని కారణంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి చెందిన ఆడబిడ్డగా తాను ఇక్కడి ప్రజలకు కాస్మొటిక్ వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రతి నెల నాల్గవ శుక్రవారం స్థానిక రెనే హాస్పిటల్ లో అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఫాగ్సీ అధ్యక్షురాలు, సీనియర్ స్త్రీల వైద్య నిపుణురాలు డా.స్వీతీ అనూప్ రావు, ఇండియన్ మెడికల్ అసోసియేన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ జనరల్ సర్జన్ డా.అనూప్ రావు, తెలంగాణా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డా.బి. ఎన్.రావు, రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫిజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

- .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రెవెన్యూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ), మార్చి–21:** మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి రెవెన్యూ సమస్యల పరిష్కారం పై అదనపు కలెక్టర్ డి.వేణు, ఆర్డీవోలు, సంబంధిత తహసీల్దార్లు, రెవెన్యూ అధి కారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలాలలో ఉన్న ప్రభుత్వ భూముల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసు కోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.యూ.పి కార్యక్రమంలో జరిగిన పొరపాట్ల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం కింద జిల్లా మండల స్థాయిలలో మనకు వచ్చే ఫిర్యాదులను పరిష్క రించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలపై ఉన్న కోర్ట్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ భూ సమస్యలపై మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు ప్రత్యేక నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, కోర్టు కేసులు, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, ప్రభుత్వ భూముల సంరక్షణ, ఎల్.ఆర్.యూ.పి సవరణ వంటి పనులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరిండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భజన కళాకారులకు సన్మానం



**చొప్పదండి ,మార్చి 21 (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం లో సుదర్శన యజ్ఞం సందర్భంగా చొప్పదండి హనుమాన్ భజన మండలి, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఆలపించిన కీర్తనలు పలువురిని ఆకట్టుకున్నాయి. తమ భజనలు, హరి సంకీర్తనలు భక్తులను అలరించాయి. ఈ సందర్భంగా భజన కళాకారులను యజ్ఞ నిర్వాహకులు గుండా రాధా కిషన్ గురుస్వామి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చీకట్ల లచ్చయ్య(ఉత్తమ గాయకుడు), డోలక్ రాజు (జానపద కళా రత్న అవార్డు గ్రహీత), దండే రవీందర్, గురుదాస్, మిట్టపల్లి శంకరయ్య, దండే రమాదేవి, గుర్రం జయప్రద, భీమనాతిని విజయలక్ష్మి, పెంచికల రమాదేవి, జననీ దేవి, గుర్రాల తిరుమల, బొడ్ల సరోజన తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో ప్రశాంతత... ఆస్ట్రల్ శ్రీకాంత్



**సుల్తానాబాద్ మార్చి 21 (ప్రజా జ్యోతి):** ధ్యానంతో ఏకగ్రత , ప్రశాంతత చేకూరుతుంది అని , తద్వారా మనిషి ఆరోగ్యంగా ఉంటాడని కాంతి జగత్ వ్యవస్థాపకులు ఆస్ట్రల్ శ్రీకాంత్ అన్నారు, శుక్రవారం సుల్తానాబాద్ పట్టణం లోని ఆర్యవైశ్య భవన్ లో విశ్వ కాంతి టీం ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ధ్యానం చేయడం ద్వారా మనిషిలోని కోపతాపాలు తగ్గడంతో పాటు... ప్రేమలు పెరుగుతా యని, ప్రశాంతత ఏర్పడుతుందని. దీంతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆఫ్ట్రల్ శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా శ్రీకాంత్ సునీత దంపతులను శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం సుల్తానాబాద్ కు చెందిన వోల్లాల మంజుల అంజయ్య, ఎన్టిపిసి కి చెందిన పద్మజ, లక్ష్మీ చంద్ర , రత్నమాల, విజయలక్ష్మి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుల్తానా బాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ముఖ్య సలహాదారు పల్లకిషన్, మార్కెట్ డైరెక్టర్ పల్ల శ్రీనివాస్ ( వాసు ), పట్టణ మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు బాదం వాణి, వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ యాంసానీ రమాదేవి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు....

- అదనపు కలెక్టర్ డి.వేణు
- తొలి రోజు 99.87% మంది విద్యార్థులు హాజరు
- 10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి ), మార్చి 21:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలం లోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సంద ర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**చొప్పదండి, మార్చి 21(ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. చొప్పదండి మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకున్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి వారిని పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. మొత్తం మండల వ్యాప్తంగా 485 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

# చొప్పదండి నూతన ఎస్ఐ గా మామిడాల సురేందర్



**చొప్పదండి, మార్చి 21 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా మామిడాల సురేందర్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా ఉన్న గొల్లపల్లి అనూష కమిషనరేట్ కు అటాచ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలై యువత భవిష్యత్తు పాడు చేసు కోవద్దని అన్నారు. శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.

# నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్

- భావి నాయకులుగా ఎదిగే అవకాశం
- సింగరేణి ఆర్జీ1 జి ఎం లలిత్ కుమార్

**గోదావరిఖని , మార్చి 21 (ప్రజా జ్యోతి):** ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం నాలుగవ అతి శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ గా ఎదుగుతుందని సింగరేణి ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అన్నారు.శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యువ పార్లమెంట్ –2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థ ప్రజలను పేదరికం నుండి బయట పడేస్తుందని,రైతులు దేశాన్ని ఆహార కొరత ఏర్పడకుండా ఆర్థిక రంగానికి వెన్నుదన్నుగా నిలబడుతున్నారన్నారు.యువ పార్లమెంట్ కార్యక్రమం ద్వారా నేటి యువత భావి నాయకులుగా ఎదిగే అవకాశం ఉందన్నారు.యువత కూడా దేశానికి కొత్త నాయకత్వానికి నాంది పలకాలని ఆకాంక్షించారు.కాలేజ్ ప్రిన్సిపల్ డా.జైకిషన్ ఓజా మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన యువ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించుకునే అవకాశం కల్పించిన శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా.మనోహర్,నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ మద్దుల వెంకట రాంబాబు కు ధన్యవాదాలు తెలిపారు.నోడల్ అధికారి ఏ.సాంబశివ రావు మాట్లాడుతూ న్యాయ నిర్ణేతలు



వివిధ అంశాలను పరిశీలించి మొత్తం 100 మార్కులకు పాయింట్లు వేస్తారని చెప్పారు.పోటీలో పాల్గొన్నవారు నిర్ధారిత అంశాలలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మొదటిరోజు 75 మంది అభ్యర్థులు హాజరు కాగా వన్ నేషన్,వన్ ఎలక్షన్,పేవింగ్ ది వే ఫర్ విక్సిత్ భారత్ మూడు నిముషాలకు మించకుండా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ డా.జి.సుబ్బారావు,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డా.ఎం.నరేష్, డా.డి.కిరణ్మయి,డా.శారద, డా.తిరుపతి, డా.పి.శంకరయ్య,పి.శ్రీదేవి,పి.ఉషారాణి,డా.సురేష్,డా.స్రవంతి,ఏస్.సమత,న్ ఎస్ ఎస్ వాలంటీర్లు,ఎన్ సీ సీ స్టూడెంట్స్,నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు కారుణ్య నియామక పత్రాలు ఇవ్వడం పట్ల హర్షం

**కాల్వశ్రీరాంపూర్, మార్చి 21, ప్రజాజ్యోతి:** పెద్దపల్లి జిల్లాలో 12 మండలాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న 12 జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు కారుణ్య నియామక పత్రాలు అంద జేయడం పట్ల జిల్లా మెజిస్ట్రేట్ కార్య నిర్వహణ అధికారి తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీ యాల్ ఉద్యోగుల పక్షాన పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు రంగురవి జనరల్ సెక్రటరీ కే మనోహర్ రెడ్డి పి సతీష్ సాదిక్ పాషా సంపత్ లిబద్దీన్ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు

## ఎస్సీ వర్గీకరణ సంఘీభావ ర్యాలీ

- మందకృష్ణ కు పాలాభిషేకం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 21:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగా అసెంబ్లీలో వర్గీకరణకు తీర్మానం చేసిన సందర్భంగా పార్టీల కతీతంగా శుక్రవారం రోజున పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు అంబేద్కర్ విగ్రహం సమీపంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మాస్టసంఘం రాష్ట్ర అధ్యక్షుడు దంతనపల్లి చిన్నస్వామి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాజీ జెడ్పిటిసిలు వంగల తిరుపతిరెడ్డి గంట రాములు మాస్టర్ సంఘం జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్ తూండ్ల రాజయ్య పాల్గొన్నారు.

## ఘనంగా యువ ఉత్సవ్ కార్యక్రమం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 21:**నెహ్రూ యువ కేంద్ర సంఘటన ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటీఎం ఎర్రన్న, జీఎం సింగరేణి రెస్క్యూ కే శ్రీనివాస్ రెడ్డి లు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి యువ ఉత్సవ్ వేడుకలు చేసుకుంటున్నామని, ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పోటీలు కూడా నేడు నెహ్రూ యువ కేంద్ర పెద్దపల్లి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని, ఈ పోటీలలో పాల్గొంటున్న యువతీ యువకులకు అభినందనలు తెలియజేశారు. ప్రపంచంలోనే భారత దేశము భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అని అన్నారు, ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశమని యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యపడుతుందని అన్నారు. నేటి యువకులు మంచి విద్యతోపాటు ఆరోగ్యానికి ఉపయోగపడే క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు సంగీతము యోగా లాంటి అంశాలలో కూడా పాల్గొనాలని అన్నారు.నేటి యువత క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడితే అనుకున్నది సాధించి వారి కుటుంబానికి దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తయారవుతారని అన్నారు.ఈ యువ ఉత్సవ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఎంపీడీవో శైలజ వివిధ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ అభ్యర్థులకు సర్టిఫికెట్స్ మెమెంటోస్ నగదు బహుమతులను అందజేసినారు.యువత ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర పెద్దపల్లి జిల్లా యువజన అధికారి ఏం వెంకట్ రాంబాబు జిల్లా యువజన ఉత్సవాల గురించి వివరించడం జరిగింది.అదే మాదిరిగా నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమాలను వివరించినారు. ఈ కార్యక్రమంలో 21 మంది వివిధ పోటీలకు సంబంధించిన జడ్జీలు, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్ ఎస్ ఎస్ క్యాడేట్స్, ఎన్ వై కే వాలంటీర్స్, 300 మంది విద్యార్థినీ విద్యార్థులు యువతి యువకులు పాల్గొనడం జరిగింది.




# మూఢనమ్మకాలపై డాక్టర్ ల అవగాహన ర్యాలీ




**జమ్మికుంట, మార్చి21, ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో గత వారం కీడు సోకిందని కీడు వంటలకు వెళ్లగా విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మూఢనమ్మకాలపై గ్రామం లో ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు.. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామంలో గడపగడపకు చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢ నమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరిచారు.. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది . హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు మరియు కూలీలు అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించడం జరిగింది..ఈ కార్యక్రమము లో ఎంపీడీఓ బీమేష్, జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ వరగంటి రవి, డాక్టర్ రాజేష్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ కార్తీక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్న కుమారి, సదానందం, పంచాయితీ కార్యదర్శి విష్ణు, ఏఎన్ఎంస్ సౌందర్య, హైమావతి, మనోవికాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, ఆశా కార్యకర్తలు మంజుల, రాజమ్మ, రాజేశ్వరి, సువర్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు..

# కేంద్రమిచ్చిన స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ ముఖచిత్రం మారింది...

- 800 కోట్ల తో కరీంనగర్ ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే...
- కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలేప్పడువచ్చినఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి..
- 16 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలే...
- కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది... బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ..
- కరీంనగర్ నగరపాలక సంస్థపై కాషాయ జెండా రెపరెపలాడాలి..ఆ లక్ష్యంతో బిజెపి శ్రేణులంతా పనిచేయండి...
- బిజెపి కరీంనగర్ నగర విస్తృత స్థాయి సమావేశంలో నేతల వ్యాఖ్యలు...



**కరీంనగర్ బ్యూరో, మార్చి 21, (ప్రజాజ్యోతి):** కేంద్రమిచ్చిన స్మార్ట్ సిటీ హోదాతో కరీంనగర్ రూపురేఖలు, ముఖచిత్రం మారిపోయిందని, దాదాపు 800 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని , కరీంనగర్ ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందని బిజెపి నేతలు వ్యాఖ్యానించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పట్టణ నాయకుల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ , మాజీ జిల్లా అధ్యక్షులు బాసర సత్యనారాయణ రావు మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, కోమల ఆంజనేయులు, బంగారు రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ లు మాట్లాడి, కరీంనగర్ పట్టణ బిజెపి శ్రేణులకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కరీంనగర్ పట్టణంలోని ప్రధాన రహదారులు, పలు ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లు , డ్రైనేజీలు , నూతన నిర్మాణాలను స్మార్ట్ సిటీ కింద చెప్పటం జరిగిందని, పదేళ్లుగా కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్రం ఇచ్చిన నిధులతోనేనని, ఈ నిధులను సాధించడం కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి ఉందన్నారు. ప్రధానంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. ఇటీవలే కేంద్రమంత్రి కట్టర్ చేతుల మీదుగా అమృత్ పథకం కింద కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ లో 24 గంటల మంచినీటి సదుపాయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, త్వరలో కరీంనగర్ పట్టణ వ్యాప్తంగా ప్రజలకు 24 గంటల మంచినీటి సౌకర్యాన్ని అందించడం కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తగిన కృషి చేస్తున్నారన్నారు. ఇన్నేళ్లుగా కరీంనగర్ పట్టణ అభివృద్ధి బిజెపి కంకణం కట్టుకుని పనిచేస్తుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసించడం లేదని , ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో ఇది తేటతెల్లమైందని, రోజురోజుకీ కాంగ్రెస్ గ్రాఫ్ దారుణంగా పడిపోతుందన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు . ఇక బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ చేయడానికే భయపడుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేక తోక ముడిచిందన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ఓ ఔటేటెడ్ పార్టీగా మారిందన్నారు. ప్రజలంతా బిజెపి మోడీ నాయకత్వాన్ని, పాలనను కోరుకుంటున్నారన్నారు. కరీంనగర్లో బిజెపి బలంగా ఉందని, స్థానికంగా కేంద్ర మంత్రి ఉన్నారని , జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లో బిజెపి శక్తి చాటి చెప్పడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పై కాషాయ జెండా రెపరెపలాడే లక్ష్యంతో బిజెపి శ్రేణులంతా పనిచేయాలన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు , తాజా మాజీ కార్పొరేటర్లు, కరీంనగర్ జోన్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, పోలింగ్ బూత్ బాధ్యులు , పట్టణ ముఖ్య నేతలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చారిత్రాత్మకం...

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ శుభ పరిణామం...
- ఎస్సీ వర్గీకరణ ఆమోదం గొప్ప విషయం...
- యువ వికాసం ద్వారా యువతకు చేయూత...
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





**కోరుట్ల మార్చి 21 ప్రజజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం ఎస్సీ వర్గీకరణకు అంగీకారం తెలపడం యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూత నందించడం వంటి ప్రతిష్టాత్మక నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి నంది చౌక్ కార్గిల్ కొత్త బస్టాండ్ మీదుగా డైమండ్ హోటల్ వరకు అక్కడ నుండి మళ్లీ తిరిగి కొత్త బస్టాండ్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రాలు చేయలేని సాహసోపేత నిర్ణయాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలు చేయడమే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల ముందుకు వెళుతుందన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా అసెంబ్లీలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం శుభపరిణామమని దీని ద్వారా బీసీలకు ఉపాధి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడం గొప్ప విషయమన్నారు ఎన్నో ఏళ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న రిజర్వేషన్లు బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకల నెరవేరబోతుందన్నారు బీసీ రిజర్వేషన్లు పెరగడం వల్ల రాబోయే రోజుల్లో అధిక శాతం బీసీలకు అవకాశాలు ఉంటాయన్నారు కావున ఇట్టి సదవకాశాన్ని బీసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేసే ప్రభుత్వం కాబట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు అలాగే యువ వికాసం పథకం ద్వారా యువతకుచేయూతనందించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు ముఖ్యంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని కావున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు సుమారు నెలకు 5 వేల రూపాయల వరకు ఆర్థిక ఇబ్బందులు తొలగించడం జరిగిందన్నారు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు చాలావరకు పుణ్యక్షేత్రాల దర్శనాలు చేసుకోవడం జరుగుతుందన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తెలియజేస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలనీ కోరారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న మీడియేటర్ వ్యవస్థ లేకుండా స్వయంగా తనకు సమాచారం అందిస్తే ఆ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్య నారాయణ ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్య నారాయణ ,చిటిమెల్లి రంజిత్ గుప్తా, మచ్చ కవిత , రిజ్వాన్, పోతుగంటి శంకర్ గౌడ్, నాయకులు అన్నం అనిల్ ,ఆడెపు మధు ,పుప్పాల ప్రభాకర్ ,బలిజ రాజారెడ్డి ,భూమారెడ్డి ,చిట్యాల లక్ష్మీ నారాయణ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ, రాంచంద్ రావు , సోగ్రాభి ,ఎడ్ల రమేష్ ,కట్కమ్ దివాకర్, మ్యాదరి లక్ష్మణ్ , యటం అరుణ్, సదుల వెంకటస్వామి, బద్ది మురళి , చిలువేరి విజయ్, అయిండ్ల గణేష్ ఏనుగు, రాకేష్, ముల్కప్రసాద్, వసీద్, అయూబ్ ,ముజబిత్, జగన్నాథ్, లక్ష్మణ్ ,వాసం అజయ్, సరికేలా నరేష్, చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నర్సయ్య ,దండిక కిషోర్, వోలేపు రాజేష్, గాదెల విజయ్, గాదెల అశోక్, శ్రీకాంత్, జికూరి కిషోర్ , పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల ప్రభుత్వ భూములను పరిశీలన

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**కోరుట్ల మార్చి 21 ప్రజాజ్యోతి ప్రతినిధి:** జగిత్యాల జిల్లాలోని కోరుట్ల పట్టణం లో ని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1304 లో 5 ఎకరాల భూమిని 928 సర్వే నెంబర్ లో 30 ఎకరాలు ప్రభుత్వ భూమినీ పరిశీలించిన్నా కలెక్టర్ సత్య ప్రసాద్ కలెక్టర్ వెంట కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమర్ సమద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ నిధుల మంజూరుకై నాలుగేళ్ళ నిరీక్షణలో అర్హులకు నిరాశే మిగిలింది

- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపణ



**జగిత్యాల, మార్చి 21 ప్రజజ్యోతి ప్రతినిధి :** దళిత యువతలో వృత్తి నైపుణ్యా లను గుర్తించి 2020-21 గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూ లలో అర్హత పొందిన యువతకు ప్రభుత్వం బ్యాంకులలో సబ్సిడీ రుణాలు మంజూరు చెక్ లు వేశారు తప్ప నిధులు విడుదల చేయలేదని నాలుగేళ్ళ నిరీక్షణలో అర్హులైన యువతకు నిరాశే మిగిలిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని టివైఎ స్ కార్యాలయంలో టివైఎస్ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి తో కలిసి పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన యువత రుణాలు మంజూరు అవుతాయని గంపెడు ఆశతో అప్పులు చేసి బ్యాంకు లలో డిపాజిట్ లు చేశారని ఇప్పటికి వడ్డీలు కడుతున్నారని జగిత్యాల జిల్లా లోనే దాదాపు నూట యాభై మంది అర్హులు వున్నరని ఇకనైనా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తారనే భరోసాలో వున్న యువతకు ప్రభుత్వం ఈమధ్యనే రాజీవ్ యువ వికాస్ పేరిట కొత్త పథకం ప్రారంభించడంతో ఇన్నాళ్లు గా నిధుల మంజూరు కై నిరీక్షించిన యువతలో నిరాశే మిగిలిందని కనీసం వారికి రాజీవ్ యువ వికాస్ లోనైన మొదటి అవకాశం కల్పించాలని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసేలా వ్యవరించి గత నాలుగేళ్లుగా రుణాలు మంజూ రు చేయక దళిత యువతను మోసం చేసిందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువతను అదుకోవాలని పేట భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి పథకం..రైతులకు ఊతం

- ఐదెకరాల్లోపు భూమి,జాబ్ కార్డు ఉన్న రైతులకు అవకాశం

**కొడిమ్యాల,మార్చి 21,(ప్రజాజ్యోతి):** ఉపాధిహామీ పథకం ద్వారా చిన్న సన్నకారు రైతులకు ప్రభుత్వం ఊతం ఇస్తుందని ఆసక్తి గలవారు పశువుల షెడ్లు,పండ్లతోటలకు దరఖాస్తు చేసుకోవాలని అదనపు డిఆర్డీవో మదన్మోహన్ సూచించారు.మండలంలోని చెప్యాల గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధిహామీ పథకం పనులను శుక్రవారం పరిశీలించారు.వేసవికాలంలో ఎండవేడిమికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.ఉపాధి హామీ పథకం ద్వారా 5 ఎకరాల లోపు ఉన్న చిన్న సన్నకారు రైతులు పశువుల షెడ్లు,పండ్ల తోటలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.వందరోజులు పూర్తిచేసుకున్న వారికి ఉన్నతి ట్రైనింగ్ కు ఆసక్తి కలిగిన యువతీయువకులు పంచాయతీ కార్యదర్శుల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.తదనంతరం నర్సరీలను పరిశీలించడం జరిగింది.ఏపివో సతీష్,టిఏ భువన్,పంచాయతీ కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

- ఈ నెల 26 లోపు దరఖాస్తు చేసుకోవాలి




**కొడిమ్యాల,మార్చి 21,(ప్రజాజ్యోతి):** వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం(ఎస్ఎంఏఎం)కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అం దించేందుకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇంచార్జ్ మండల వ్యవసాయాధికారి చంద్ర దీపక్ ఓ ప్రకటనలో తెలిపారు.50 శాతం సబ్సిడీ పై ఇచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చాయన్నారు.కొడిమ్యాల మండల పరిధిలో పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్-5,బ్యాటరీ స్ప్రేయర్స్-5,రోటవేటర్లు-2,ట్రాక్టర్ డ్రన్ ఇంప్లిమెంట్స్(కల్టీవేటర్స్/కేజీవీల్స్)-3, జగిత్యా ల డివిజన్ పరిధిలో సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్-4,బండ్ ఫార్మర్-2,బ్రష్ కట్టర్-2,పవర్ టిల్లర్-1,జగిత్యాల జిల్లా పరిధిలో ట్రాక్టర్లు-3,పవర్ వీడర్ లు-2,స్ట్రా బెలర్-2,డ్రోన్-1 తదితర పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆసక్తి,అర్హత గల రైతులు ఈ నెల 26 లోపు దరఖాస్తుతో పాటు ఫోటో,పట్టాదారు పుస్తకం,ఆధార్ జిరాక్స్ లను జతచేసి మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## ప్రశాంతంగా 'పది'పరీక్షలు

- తొలిరోజు 100 శాతం హాజరు



**కొడిమ్యాల,మార్చి 21,(ప్రజాజ్యోతి):** మండలంలో మొదటిరోజు 'పది' పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 393 మంది విద్యార్థులకు వందశాతం విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

## చిరుజల్లుతో పులకరించిన పుడమి తల్లి

**వేసవి ప్రారంభంలోనే ఎండలు దంచికొట్టాయి, ఎండ ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఇలాంటి తరుణంలో ప్రజలకు నేనున్నాను అంటూ చిరుజల్లులు కురిసి పుడమిని ముద్దాడింది. దీంతో ఒక్కసారి ప్రకృతి పులకరించింది. ప్రజలకు ఉపశమనం లభించింది..**



**ఎల్లారెడ్డిపేట, మార్చ్, 21, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండకాసి ఆ తర్వాత మబ్బులుపట్టాయి. అప్పుడు మొదలైన వర్షం రాత్రి వరకు కొనసాగింది. అప్పటి వరకు ఉక్కపోతతో అల్లాడిన జనం వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు. భారీవర్షంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. చెరువులు, కుంటల్లోకి వరదనీరు వచ్చిచేరింది. ఆయా గ్రామాలలో రహదారిపై వరదనీరు చేరడంతో వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగింది. నిత్యం రద్దీగా ఉండే మార్గాలలో వరదనీరు చేరడంతో ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. మండలంలో సాయంత్రం నుంచి రాత్రివరకు ఎడతెరిపిలేకుండా వర్షం కురిసింది. వర్షం కురుస్తున్నంతసేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. మండలలోని అల్మాస్పూర్, అక్కపల్లి, రాచర్ల గొల్లపల్లి, రాచర్ల బొప్పాపూర్, తిమ్మాపూర్, గుండారం, కోరుట్లపేట, నారాయణపూర్, బండలింగంపల్లి, గ్రామాలలో కుండపోతగా వర్షం కురిసింది. మరోవైపు వర్షాలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఉపసమనం లభించింది.

## డిప్లొమా ఇన్ హాండ్లూమ్ టెక్నాలజి కోర్సు చదువుటకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 21:** తెలంగాణ రాష్ట్రము నందు నూతనముగా మంజూరు కాబడిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజి (ఐఐహెచ్టి) హైదరాబాదు నందు మొదటి సంవత్సరము (2025-26) నకు (60) సీట్లకు చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత & జౌళి శాఖ, కరీంనగర్ సహాయ సంచాలకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్సు వ్యవది: (3) సంవత్సరములు. (ఆరు సెమిస్టర్లు) విద్యార్హతలు:ఈ కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తిర్నులై యుండవలెనన్నారు., వయస్సు: 01-07-2025 తేది నాటికి బి.సి. మరియు జనరల్ కేటగిరిలకు (23) సంవత్సరములు వయస్సు ఉండవలెను. షెడ్యుల్ కులాలు/పెడ్యుల్ తెగల వారికి (25) సంవత్సరముల వయస్సు వరకు అనుమతించబడునని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను (3) సంవత్సరముల డిప్లొమా ఇన్ హాండ్లూమ్ టెక్నాలజి కోర్సు చదువుటకు ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటీ కార్యాలయములో దరఖాస్తులు సమర్పించగలరని, ఇతర వివరాలకు శ్రీ హిమజా కుమార్, ఓ.ఎస్.డి. సెల్ నెంబర్. 9030079242 ద్వారా సంప్రదించగలరని పేర్కొన్నారు.

## గుమ్లాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ కు వంట సామాగ్రి అందజేత



**చొప్పదండి, మార్చి 21 (ప్రజా జ్యోతి):** ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండలంలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. కాగా మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట సామాగ్రి పాడైపోయిందని పాఠ శాల యాజమాన్య కమిటీ కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు అవసరమైన సామాగ్రి అందించాలని సూచించారు. ఆయన స్వంతంగా ఇరవై వేల రూపాయల విలువైన మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని పాఠశాలకు అందచేశారు. కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,ఆకుల సతీష్, పెరుమండ్ల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సందడిగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ (భగత్ నగర్) వార్షికోత్సవ వేడుకలు




**కరీంనగర్ బ్యూరో, మార్చి 21, (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని,వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ప్రముఖ గ్రంధకర్త కెప్టెన్.డా.బి. మధుసుధన్ రెడ్డి , విశ్రాంత ప్రిన్సిపాల్, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మైదానంలో "ఫ్లిక్కర్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల భగత్నగర్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞాన సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని మరియు అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. మన దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహిస్తున్నామని, ప్రోత్సాహకాలను అందిస్తున్నామని తెలియజేశారు.విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు.నేడు అల్ఫోర్స్ తెలంగాణ విద్యారంగానికి తలమానికమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ తన విద్యా విదానాలు చాలా మార్గదర్శకమని, అభినందనీయమని కొనియాడారు.విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తు విద్యాభివృద్ధికి పర్యాయపదంగా మారారని అభివర్ణించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ గత 35సం॥లుగా తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి విశిష్ట సేవలు అందిస్తు తలమానికంగా నిలుస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులందరు ఉత్తమం ఉత్తమంగా స్థిరపడేలా అత్యుత్తమ శిక్షణనందిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పరీక్ష అయిన గేట్-2025లో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసించిన యస్.హర్షిత్ రెడ్డి. ఆన్ఇండియా 60 ర్యాంకు సాధించిడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ గ్రూప్ 1, 2 & 3 ఫలితాల్లో సైతం చాలా మంది అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం మా విద్య విదానానికి నిదర్శనమని తెలుపుతూ భవిష్యత్తులో సైతం అల్ఫోర్స్ అగ్రగామిగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయాలని కోరారు.వార్షిక ప్రణాళికల్లో భాగంగా నిర్వహించిన పలు పరీక్షలలో, ప్రతిభపాటవ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గువ్వా గోరింక,మనసా తెలుసా, బుల్లెట్బండి, ఐఆమ్ పర్ఫెక్ట్ ,మిస్టర్ పర్ఫెక్ట్, సాహో సాహో పలు నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది పరీక్షా కేంద్రాలను సందర్శించిన రూరల్ ఏసీపీ



కరీంనగర్ క్రైం,మార్చి 21,ప్రజాజ్యోతి: కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ ప్రభుత్వ పాఠశాల , కొత్తపల్లి మండలం రేకుర్తిలోని ప్యారడైస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ శుక్రవారం సందర్శించారు,ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు కొనసాగుతున్న కేంద్రాల వద్ద ఏప్రిల్ 04వ తేదీ వరకు 163 బిఎన్ఎస్ (2023) (భారతీయ నాగరిక సురక్ష సంహిత) సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు,పరీక్షలు కొనసాగుతున్న కేంద్రం వద్ద నుండి 500 మీటర్ల దూరం వరకు ఇద్దరుకు మించి గుమికూడి ఉండరాదని పేర్కొన్నారు.పరీక్షా సమయంలో పరిసర ప్రాంతాల్లోని ఇంటర్నెట్ కేంద్రాలు,జిరాక్స్ షాపులు మూసి ఉంచాలని సూచించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



**కరీంనగర్ క్రైం,మార్చి 21,ప్రజాజ్యోతి:** వృద్ధురాలు కనిపించకుండా పోయిన ఘటన శుక్రవారం కరీంనగర్ లో చోటు చేసుకుంది, కొత్తపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన పల్లి మండలం కోరం గ్రామానికి చెందిన వృద్ధురాలు సావనపల్లి లక్ష్మి (70) బస్సులో కరీంనగర్ కు ప్రయాణిస్తూ అదృశ్యం అయింది.ఎత్తు 05 అడుగుల 04 అంగుళాలు,నలుపు రంగు,గుండ్రని ముఖం కలిగి ఉంటుంది.గులాబీ రంగు చీర నీలం రంగు జాకెట్ ధరించి బస్సులో ప్రయాణిస్తూ అదృశ్యం అయినది.ఆమె కోసం ఆమె బంధువులు, పోలీసులు ప్రతిచోట ఆమె ఆచూకీ కోసం ఆరా తీస్తూ గాలిస్తున్నారు.ఆమె ఆచూకీ లభించినట్లయితే కొత్త పల్లి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఫోన్ నంబర్లు 9494490268 లేదా 8712670765 లకు సమాచారం అందించాలని స్టేషన్ హౌస్ అధికారిని ప్రొబేషనరీ ఐపీఎస్ అధికారిని వసుంధర యాదవ్ కోరారు,

## ప్రశాంతంగా మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు



**ఇల్లందకుంట, మార్చి21( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగింది.. ఉదయం 9:30 నుండి 12 :30 వరకు పరీక్షలు కాగా 9 గంటలకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించారు. ఇల్లందకుంట మండలంలో మొత్తం 2 పరీక్ష కేంద్రాలు కాగా ఇల్లందకుంటలో 1 టేకుర్తి మాడల్ స్కూల్ లో 1ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల విద్యాధికారి రాముల నాయక్ మాట్లాడు తూ తెలుగు పరీక్షకు 150 మంది విద్యార్థు హాజరయ్యారని విద్యార్థులకు తాగు నీరు తో పాటు పరీక్షలు రాయడానికి అవసరం అయిన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేశారు..

## ఈతకు వెళ్లి గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం



**హుజురాబాద్ రూరల్ , మార్చి 21 ( ప్రజాజ్యోతి):** హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి ఎస్ఆర్ఎస్పీ కెనాల్ లో కొట్టుకొని వచ్చిన గుర్తు తెలియని శవం ఆచూకీ లభించింది. మృతుడు మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన వాసాల అరవింద్ (21)గా పోలీసులు గుర్తించారు. అరవింద్ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతుండగా ఈ నెల 19న స్నేహితులతో కలిసి ఎల్ఎండి లోని ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వద్దకు ఈత కోసం వెళ్లి గల్లంతైనట్లు ఎల్ఎండి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. తుమ్మనపల్లి వద్ద లభించిన అరవింద్ మృతదేహాన్ని బయటికి తీసి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి పోలీసులు తరలించారు.

# తప్పుదోవ పట్టించడానికే గోదావరి గోస యాత్ర

- కాలేశ్వరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధం
- ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రాజ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సతీష్



**గోదావరిఖని , మార్చి 21 (ప్రజాజ్యోతి):** ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు టిఆర్ఎస్ నాయకులు కోరుకంటి చందర్ గోదావరి గోస యాత్ర చేపట్టారని ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సతీష్ ఆరోపించారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తమ హాయాంలో గోదావరి నిండుకుండలా ఉండేదని ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎడారిలా మారిపోయిందని టిఆర్ఎస్ నాయకులు గోదావరి గోస అనే పేరుతో చేస్తున్న యాత్ర చూస్తుంటే వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీ యాత్ర కి బయల్దేరినట్టు ఉందని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల నాణ్యత లోపంతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడం వల్ల గోదావరి ఎండిపోయిందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం అంటే ఎన్నో బ్యారేజీ లు ఎన్నో పంప్ హౌస్ లు ఎన్నో కాల్వలు ఎన్నో సొరంగాలు అని కాళే శ్వరం ప్రాజెక్టు 7 లింక్ ల కలియిక అని అందులో లింక్1 తలాపున ఉన్న గోదావరి నది లోని నీటి లభ్యతను వివ రిస్తుందని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు ను సుమారు రూ.1,47,000 కోట్ల తో నిర్మించారని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కి గుండెకాయ మేడిగడ్డ బ్యారేజీ అని,ఈ మేడిగడ్డ సుమారు రూ.1800 కోట్ల ఖర్చుతో 7బూర్జ్ ఖలీఫా నిర్మాణనీకి వాడే కాంక్రీట్,15 ఈఫిల్ టవర్ల నిర్మాణానికి సరిపడే ఉక్కును 72 గంటలో 25,584 ఘనపు మీటర్ల కాంక్రీట్ పోసి నిర్మించిన అద్భుతమైన కట్టడమని నాటి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుందని గుర్తు చేశారు.గోదావరి నీరు తగ్గుతున్న వేల ప్రాణహిత నుండి వచ్చిన నీటిని ఒడిసిపట్టి వెనకి తోడి ప్రాణహిత కలవక ముందు ఉండే గోదారిలో నీళ్లు ఎత్తి పోయడమే మేడిగడ్డ బ్యారేజీ ప్రాముఖ్యత అని వివరించారు.ఉత్తర తెలంగాణ కు ప్రాణహిత నీరు అందాలంటే మేడిగడ్డ ఆధారం అని వెల్లడించారు.బ్యారేజీ లోని 7వ బ్లాక్ వద్ద జరిగిన ప్రమాదమని విశ్లేషించిన ఎన్డీఎస్ ఎ,సి డబ్ల్యూ సి అధికారులు ఇచ్చిన అధికారిక నివేదిక లో నిర్మాణ సమయంలో నాణ్యత లోపం వల్ల మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని స్పష్టంగా చెప్పారన్నారు.ఇపుడు ఉన్న పరిస్థితిలో ప్రాణహిత నుండి వచ్చే నీటిని నిలువచేసి,ఆ నీటిని వెనక్కి తోడి అన్నారం బ్యారేజీ లోకి,అన్నారం బ్యారేజ్ నుండి సుందిళ్ల బ్యారేజీ లోకి, సుందిళ్ల నుండి ఎల్లంపల్లి లో కి నీటిని తోడడం అసా ధ్యమన్నారు.మొత్తం ప్రాజెక్ట్ ప్రయోజనానికే గండి పడిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కి సంబంధించ అధికారులు స్పష్టంగా వెల్లడించారని వారు పేర్కొన్నారు.నాటి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఇంతటి నష్టంతో ప్రస్తుతం మేడిగడ్డ నుండి అన్నారం బ్యారేజీ కి,అన్నారం బ్యారేజీ నుండి సుందిళ్ల బ్యారేజీ కి,సుందిల బ్యారేజీ నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు నీటిని ఎత్తి పోతల పంపింగ్ జరగ కపోవడం వల్లే ఉత్తర తెలంగాణ ప్రాంత ప్రజలకు నీటి కొరత ఏర్పడిందనే విషయం వాస్తవం అన్నారు.రామగుండం మాజీ ఎమ్మెల్యే కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమని నిజాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే శాస్త్రీయ పరమైన చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. విలేకరుల ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు నజీముద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి బైరిమల్ల రాజ్ కుమార్,చొప్పరి శ్రీనివాస్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు బైరిమల్ల దుర్గ ప్రసాద్,ప్రశాంత్,సోషల్ మీడియాకోర్డినేటర్ ధూళికట్ట సతీష్,నాయకులు ఏం డి.గౌస్, అల్లీ శంకర్, అశోక్, ఎల్లేష్, రోహిత్, జోన్స్ ,ప్రకాష్, నాని స్వరాజ్, రిక్కీ, చరణ్, వాసు పాల్గొన్నారు.

## సుంకె పై కొత్తూరి ధ్వజం



**చొప్పదండి, మార్చి 21 (ప్రజాజ్యోతి):** మండలంలోని మల్లన్నపల్లెలో గురువారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎండిన పంట పొలాలను పరిశీలించడం చూస్తుంటే హంతకుడే సంతాప సభ పెట్టినట్లుందని మార్కెట్ ఛైర్మన్ కొత్తూరి మహేష్ విమర్శిం చారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు మీ దగ్గరికొస్తే వడగండ్ల వానలు పడి నష్టపోయారు అనుకోండన్న మీ మాటలను ఈ నియోజకవర్గ రైతులు ఇంకా మర్చి పోలేదన్నారు. వరదకాలువకు తూములు ఏర్పాటు చేసి నాన్ కమాండ్ ఏరియాకు నీరు అందిస్తామని అట్టహాసంగా అప్పటి మంత్రి ఈటెల రాజేందర్ తో కలిసి శంకుస్థాపన చేసి తట్టెడు మట్టి కూడా తీయలేని నువ్వు రైతుల కోసం మాట్లాడటం నవ్వొచ్చే అంశమన్నారు. వడగళ్ల వానలతో నియోజకవర్గంలో నష్టపోయిన రైతులకు నష్టరిహారం చెల్లిస్తామని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రామడుగులో ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోలేదని, అప్పుడే రైతుల పట్ల నీకున్న సోయి ఏపాటిదో తెలిసిందన్నారు. కానీ మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గెలిచిన వెంటనే వరద కాలువకు తూము పనులను గుమ్లాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి నియోజకవర్గంలోని 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులను ప్రారంభించడంతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని నిత్యం అధికారులతో సమీక్షలు నిర్వ హిస్తున్నారు. ఏదో రైతులు, ప్రజలు మర్చిపోయేలా ఉన్నారని కపట ప్రేమ చూపిస్తూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావ్ కానీ నీ హయాంలో ఒక్క రైతును ఆదుకున్న పాపాన పోలేదన్నారు.

## 10 పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో, మార్చి 21, (ప్రజాజ్యోతి):** జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్ధన రావు తెలిపారు. పరీక్షల తొలి రోజు ప్రథమ భాష పరీక్ష నిర్వహించగా, రెగ్యులర్ విద్యార్థులుగా నమోదు చేసుకున్న 12,188 మంది విద్యార్థుల్లో 12,173 మంది హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థుల విభాగంలో 15 మందికి గాను 9 మంది పరీక్ష రాయగా, 6 మంది గైర్హాజరయ్యారు.పరీక్షల సజావుగా నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మొత్తం 38 పరీక్షా కేంద్రాలను వివిధ అధికారుల బృందాలు పరిశీలించాయి. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ బృందాలు 21 కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ 9 కేంద్రాలను, జిల్లా విద్యాశా ఖాధికారి 4 కేంద్రాలను, రాష్ట్ర పరిశీలకులు 1 పరీక్షా కేంద్రాన్ని, అదనపు కలెక్టర్ 3 కేంద్రాలను తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకున్నామని, మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.

## సనాతన ధర్మాన్ని నిలుపుకోవడంలో భగవద్గీత ఆవశ్యకం

- 5వేలమందితో భగవద్గీత పఠనం చారిత్రాత్మక ఘట్టం..
- పరివారసమేతంగా పారాయణంలో పాల్గొనాలి..
- సనాతన ధర్మప్రచార సమితి అధ్యక్షులు శ్రీనివాస్..



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి21:** సనాతన హిందూ ధర్మాన్ని పరి రక్షించడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథని శ్రీనివాస్ అన్నారు. ఈనెల 23న మంథని కేంద్రంలో 5వేల మందితో భగవద్గీతా పారాయణం నిర్వహణలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భగవద్గీతను నిత్యం చదవడం వల్ల వ్యక్తి జీవనవిధానంలో మంచి మార్పు జరుగుతుందన్నారు. భగవద్గీత గొప్ప తనాన్ని గ్రహించిన అనేకమంది విదేశీయులు శ్రీక్రిష్ణతత్వాన్ని గ్రహిస్తున్నట్లు వివరించారు. 9నెలల అంతరిక్ష్య యాత్ర అనంతరం భూమికి చేరుకున్న సునితా విలియం తనవెంట వినాయకుడి ప్రతిమతో పాటు భగవద్గీతను తీసుకెళ్ళినట్లు పేర్కొనడం మామూలు విషయం కాదన్నారు. ప్రతీ హిందువు తన జీవితంలో భగవద్గీతను చదవడంతో పాటు, తమతమ పిల్లలకు భగవద్గీత శ్లోకాలను నేర్పించాలన్నారు. అదేవిధంగా మంథనిలో తలపెట్టిన మహా భగవద్గీత పారాయణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పారాయణ కార్యక్రమంలో సాధు సంతులు, ప్రవచనకారులు, హిందూధర్మప్రచార స్వామీజీలు పాల్గొననున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం భగవద్గీత కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సనాతన ధర్మప్రచార సమితి ప్రతినిధులు పుప్పాల విక్రమసింహారావు, క్రిష్ణమూర్తి, బండారి సురేష్ కుమార్, కొండమనేని అశోక్, ఆవుల రాజేష్, మంథని క్రిష్ణ, పాల్గొన్నారు.

## మొదలైన పదవ తరగతి పరీక్షలు



**హుజురాబాద్ రూరల్, మార్చి 21 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు హుజురాబాద్ డివిజన్ లో ప్రశాంతంగా జరిగాయి. హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో మొత్తం 15 పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఉండగా 2358 మంది పిల్లలు పరీక్ష రాయాల్సి ఉండగా మొదటి రోజు 2353 మంది పరీక్షలు రాశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. హుజురాబాద్ మండలంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు వ్రాసే విద్యార్థుల కోసం నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాల తో పాటు చెల్పూర్ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. 815 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని, నలుగురు ప్రైవేటు విద్యార్థులకు ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరగడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి సెంటర్ లో సిట్టింగ్ స్క్వాడ్ ను ప్రభుత్వం నియ మించిందని అన్నారు. దీనికి తోడు పోలీస్ శాఖ ప్రతి సెంటర్ వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి పరీక్షలు సక్రమంగా జరిగే విధంగా చూశారు.

## సీపీని కలిసిన నూతన ఎస్సైలు







**కరీంనగర్ క్రైం,మార్చి 21, ప్రజాజ్యోతి:** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల్లో రామడుగు నూతన ఎస్సైగా కె. రాజు,గంగాధర నూతన ఎస్సైగా బి.వంశీకృష్ణ, చొప్పదండి నూతన ఎస్సైగా యం. సురేందర్ లు శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వ హించాలని పోలీస్ కమిషనర్ ఎస్ఐలకు సూచించారు.

## ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

- డీ యస్ పి డీ రఘు చందర్







**ధర్మపురి (మార్చి 21 )ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని యశ్వంతరావు పేట గ్రామంలో గల మజీద్-ఈ-కుబా నందు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి, ఇఫ్తార్ విందుకు జగిత్యాల డిఎస్పి డీ రఘు చందర్, ధర్మపురి సిఐ ఏ రాంనరసింహా రెడ్డి తో కలిసి యస్ ఐ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పీ అశోక్ కుమార్ ఐ పి యస్ సూచనల మేరకు ప్రతి ప్రార్థన స్థలంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని, సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సి ఐ ఎ రాం నరసింహా రెడ్డి, బుగ్గారం యస్ ఐ యమ్ శ్రీధర్ రెడ్డి,మసీద్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితునికి 5 నెలల 10 రోజులు జైలు శిక్ష,50 రూపాయాల జరిమాన

**జగిత్యాల, మార్చి21, ప్రజాజ్యోతి:** వివరాల్లోకి వెళ్ళితే కోనవల్లి గ్రామం,నిజామాబాద్ జిల్లాకు చెందిన గంగారం అనే వ్యక్తి ఆరోగ్యం బాగాలేక జగిత్యాల లోని హాస్పిటల్ కు చికిత్స గురించి వచ్చి తిరిగి అతని సొంత గ్రామానికి వెళ్లే క్రమంలో అర్ధరాత్రి సమయం కాగా బస్సు లు లేకపోవడంతో బస్టాండ్ లో నిద్రించగా అక్కడ అతని బ్యాగు మరియు అందులో ఉన్న 18,300 రూపాయలు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించడం జరిగింది. ఇట్టి విషయం గురించి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలిసులు దొంగతనం చేసిన నిందితుడు కొమరం సత్తయ్య, భద్రకాళి గ్రామం మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తించి అతడి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది. ఈరోజు కోర్టు లో నిందితుడు దొంగతనం చేసినట్లు ఒప్పుకొనగా నిందితునికి 5 నెలల 10 రోజుల జైలు శిక్ష, 50 రూపాయల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ జేఎఫ్ సిఎం జడ్జి జితేందర్ గారు తీర్పునిచ్చారు.

## ధర్మపురి లో భారీ వర్షం





**ధర్మపురి రూరల్ (మార్చి 21 )ప్రజా జ్యోతి :** ధర్మపురిలో భారీగా వర్షంతో పాటు రాళ్ల వర్షము కురుసింది.ఎండ వేడిమీతో ఇబ్బంది పడుతున్నధర్మపురి ప్రజలకు వర్షం తో ఒకసారి వాతావరణం చల్లబడింది.రాళ్ల వాన తో రైతులకు ఇంకో కొన్ని రోజులలో చేతికచ్చే పంట నష్టం వాటిల్లింది అలాగే మామిడి రైతులకు మామిడి పిందే కాయలు రాలిపోయి నష్టం వాటిల్లింది.

# ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు

**ధర్మపురి రూరల్, (మార్చి 21)ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లాలోని శ్రీలక్ష్మీనర సింహస్వామి వారి దేవస్థానము ధర్మపురిలో గల హుండీలు తేది:21-03-2025 శుక్రవారము రోజు (81) రోజులకు సంబంధించినవి గత సంవత్సరం తేది:30-12-2024 నుండి ఈ సంవత్సరం 21-03-2025 వరకు విప్పి లెక్కించగా మొత్తం ఆదాయము రూ||66,02,628/-లు రాబడినది మరియు మిశ్రమ బంగారము 59గ్రాములు, మిశ్రమ వెండి 8 కిలోల 400గ్రాములు మరియు విదేశి నొట్లు 37 వచ్చినవి అని తెలిపారు ఈ కార్యక్రమములో శ్రీమతి ఎన్. సుప్రియ సహాయ కమీషనర్ దేవాదాయశాఖ కరీంనగర్. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాస్ , ఆలయ అధ్యక్షులు జక్కు రవీందర్ , ధర్మకర్తలు ఎదులాపురం మహేందర్, బాదినేని వెంకటేష్,బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, స్థంభంకాడి గణేష్, సంబెట తిరుపతి, శ్రీమతి వొజ్జల సౌజన్య. అవ్వ సుధాకర్, ఉప ప్రధాన అర్చకులు & ఎడ్అఫిషియో మెంబర్ నేరళ్ళ శ్రీనివాచార్యులు, సూపరింటెండెంట్ డి.కిరణ్, సీనియర్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్, మాజీ దేవస్థాన ధర్మకర్తలు గునిశెట్టి రవీందర్, ఒజ్జల నరేందర్, ఆర్యవైశ్య సంఘం, కోశాధికారి



జక్కు దేవేంధర్ మరియు తిరుమల సేవా గ్రూప్ ఇంచార్జ్ శ్రీ రవీందర్ మరియు సభ్యులు, కరీంనగర్, ధర్మపురి, లక్షేటిపేట సేవకులు, ఇతరులు, అలాగే తెలంగాణ గ్రామీన బ్యాంక్ మేనేజర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు దేవస్థాన అర్చకులు సిబ్బంది, భక్తులు పాల్గోన్నారు.

## జగిత్యాల జిల్లాలో అకాల వర్షం

- కన్నీటి పర్వతం అవుతున్న రైతులు
- పొట్ట దశలో ఉన్న వరి
- నేల రాలిన మొక్క జొన్న పంట
- కన్నీరు మున్నీరు అవుతున్న మామిడి రైతులు

**జగిత్యాల, మార్చి21,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో ఉరుములు మెరుపుల తో కూడిన కూరిసిన అకాల వర్షం కారణంగా పలు మండలాల్లో పంటనష్టం జరిగింది చేతికి అంది వచ్చే సమయంలో అకాల రాళ్ళ వర్షం కురియడంతో చాలా చోట్ల పంట నష్టం జరిగింది.

## అత్యంత వైభవంగా వెంకటేశ్వర స్వామిఏకాంతోత్సవాలు



**ధర్మపురి రూరల్ (మార్చి 21)ప్రజా జ్యోతి :** జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పుణ్య క్షేత్రంలో మార్చి 10నుండి ప్రారంభమైన బ్రమ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం వెంకటేశ్వర స్వామి ఏకాంతోత్సవం కమణీయం కడురమణీయంగా జరిగింది. స్వామి వారు ఆసిన్నులైన సేవ కార్యక్రమం ఆలయం లోపల వెంకటేశ్వర స్వామిని ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ అర్చకులు ప్రత్యేక పూజల మధ్య ఆలయ కమిటీ చేర్మెన్, కమిటీ సభ్యులు వేలాది భక్తులు వెంకటేశుని నామ స్మరణలమధ్య స్వామి వారికీ ఏకాంతోత్సవం నిర్వహించారు నిర్వహించారు.

## దివ్యాంగ పిల్లలకు రవాణా సౌకర్యం

**చొప్పదండి, మార్చి 21(ప్రజా జ్యోతి):** దివ్యాంగ పిల్లలు భవిత కేంద్రానికి వచ్చేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఎం ఈ ఓ దీక్షితుల శ్రీనివాస్ తెలిపారు. దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారి పనుల వల్ల తమ పిల్లలను తల్లిదండ్రులు భవితకు తీసుకురాలేకపోతున్నారని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రవాణా సౌకర్యానికి ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. దివ్యాంగ పిల్లలను భవి తకు పంపాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



## విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటేనే భవిష్యత్తు



**కోరుట్ల మార్చి 21 ప్రజాజ్యోతి ప్రతినిధి:** స్థానిక రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బికాం చదువుతున్న విద్యార్థులకు మార్చి 10 నుండి 21 వ తేదీ వరకు 11 రోజులపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఫైనాన్షియల్ అకౌంటింగ్ స్కిల్స్ గురించి ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ జెన్పాక్ట్ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా కళాశాల యాద రామకృష్ణ కరస్పాండెంట్ మాట్లాడు తూ విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రకాల నైపుణ్యాలు పెంచుకొని అధునాతన టెక్నాలజీ సహాయంతో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించ వచ్చని తెలియజే శారు .ఈ శిక్షణ కార్యక్రమంలో జన్పాక్ట్ కంపెనీ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్లు తేజ్ బహదూర్ ,అన్షుమాన్, కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపల్ బెజ్జరపు ప్రవీణ్ కుమార్ మరియు అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం



**కోరుట్ల మార్చి 21 ప్రజజ్యోతి ప్రతినిధి:** గురువారం (నిన్న ) సాయంత్రం ప్రకటించిన శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. భీమనాతి శివాని ఎంపీసీఎస్ లో 9.46 జిపిఎ, చింతకుంట హాసిని బిజెడ్సి లో 9.45 జిపిఎ, చేపూరి శ్రీవల్లి ఎంఎస్టిడిఎస్ లో 9.3 జిపిఎ, బత్తుల ప్రవళిక బి జెడ్ సి లో 9.1 జిపిఎ, సిరికొండ వైష్ణవి బీకాం కంప్యూటర్లో 9.16 జిపిఎ, కేతిరెడ్డి వైష్ణవి ఎం ఎస్ టి సి ఎస్ లో 9.12 జిపిఎ, ఆసిమా నిషాత్ బీ జెడ్ సి లో 9.11 జిపిఎ సాధించి యూనివర్సిటీలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# పరిశుభ్రత ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది

- పరిశుభ్రత కై ప్రజలు సహకరించాలి
- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



హుజురాబాద్ రూరల్ ,మార్చి 21 ( ప్రజా జ్యోతి ): పరిశుభ్రత ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు సహకరించాలని అదనపు కలెక్టర్ హుజురాబాద్ మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లోని సర్కిల్ లో ఆయన మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు చెత్త డబ్బాలు అందించారు. నూతన ట్రాక్టర్లకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలు, వాకర్స్, విద్యార్థులతో కలిసి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ సభలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మొదలుపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ విజయవంతం కావాలంటే ప్రజల తోడ్పాటు అవసరమని, ప్రజల సహకారంతో స్వచ్ఛ హుజురాబాద్ సాధన సాధ్యమవుతుందని అన్నారు. హుజురాబాద్ చైతన్యవంతమైన ప్రాంతమని, ఆరోగ్య రక్షణలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. హుజురాబాద్ పట్టణమును స్వచ్ఛ హుజురాబాద్ గా తీర్చిదిద్దుటకు గాను ప్రజలెవ్వరు కూడా చెత్తను రోడ్ల పై వేయకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ సక్సెస్ కావాలంటే తప్పనిసరిగా ప్రజల సహకారం అవసరమని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. ప్రతి రోజు కూరగాయలను, కిరాణ సామాగ్రిని కొనుగోలు చేయుటకు బట్ట సంచులను మాత్రమే వినియోగించాలని కోరారు. ఐఇసి ప్రత్యేక అధికారి ఫణి మాట్లాడుతూ అందరి సహకారంతో హుజురాబాద్ పట్టణాన్ని పరిశుభ్రత హుజురాబాద్ గా మార్చాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య మాట్లాడుతూ ఉద్యోగులు, ప్రజల సహకారంతో ఆస్తి పన్ను వసూలు లో 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే హుజురాబాద్ మున్సిపాలిటి ప్రత్యేక స్థానం పొందిందని, పరిశుభ్రత విషయంలో కూడా ప్రజలందరి సహకారంతో స్వచ్ఛ సర్వేక్షన్ లో ఘనత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా సేవ్ ద ట్రీస్ అధ్యక్షులు సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, కొన్ని రాజిరెడ్డి, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కబడ్డీ క్లబ్ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జె. శ్రీకాంత్, ఎండి. రషీద్, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, మెప్మా సిఎల్ఆర్పీ & ఆర్పి లు, పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి మారుపేర్ల సమస్య అసెంబ్లీ లో ప్రస్తావించాలి



గోదావరిఖని, మార్చి21 (ప్రజాజ్యోతి): సింగరేణిలో గత ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య ను రామగుండం ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించాలని సింగరేణి మారుపేర్ల బాధితుడు వంగా సంతోష్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అసెంబ్లీలో మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్లాలని కోరారు.నిత్యం కన్నీరు పెట్టుకుంటూ జిఎం ఆఫీస్, కొత్తగూడెం హెడ్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ బాధపడుతున్నామన్నారు.ఈ నెల 7,8వ తేదీలో జరిగిన సింగరేణి సిఎండి లెవెల్ స్ట్రక్చర్ మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వెంటనే కమిటీ వేసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని,అందుకు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.2021లో జరిగిన ఆర్ఎల్పి ఒప్పందంలో కూడా మారుపేరులో విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య ఇప్పటికీ ఇంకా అమలుపరచక పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.ఇప్పుడు జరిగిన ఒప్పందాన్ని అమలు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా చేయడానికి మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య బాధితులంతా ఏకమవుతామని తేల్చి చెప్పారు. విలేకరులు ఈ సమావేశం మారుపేర్ల బాధితులు కొమరమ్మ, తిరుమల శ్రీనివాస్,పొన్నం వెంకటేష్,ఆవుల రవి,డిష్ బాబు,ఏర్ల రాజయ్య, రవికుమార్, పుట్ట సత్యం, శ్రావణ్ గౌడ్, రామిళ్ళ సందీప్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలి

- ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ.



హుజురాబాద్ రూరల్,మార్చి 21 ( ప్రజా జ్యోతి): విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కిట్సోజెన్ – 25 ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుకుంటున్నప్పుడే ఉత్తమ క్రమశిక్షణను, అంకితభావమును అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఒక వ్యక్తి యొక్క పరిపూర్ణ వికాసం, పూర్ణ వ్యక్తిత్వము కలుగుతుందని , తల్లిదండ్రుల పట్ల, తోటి విద్యార్థుల పట్ల సమాజం పట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని అన్నారు. మారుతున్న సాంకేతిక సమాజంలో కంప్యూటర్, ఇంటర్నెట్, మొబైల్ మొదలగు సాధనంల వలన విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కోల్పోయి చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థి అతను తమ యొక్క జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకొని తదనుగుణముగా కష్టపడాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కొత్త పరికరాలను కనుగొని మానవ జీవితంలో మరింత సుఖమంతం చేయాలని అన్నారు. ఇతర నేరాలతో పాటు ప్రస్తుతము సమాజంలో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నదని, సైబర్ నేరాల బారిన ఉన్నత విద్యావంతులు కూడా బలి అవుతున్నారని, అందువలన విద్యార్థులు కొత్త, కొత్త సాంకేతిక పరిజ్ఞానం కనుగొని సైబర్ నేరాలను అరికట్టే విధముగా కృషి చేయాలని, సమాజానికి అవసరమైన కొత్త కొత్త కంప్యూటర్ అప్లికేషన్లను కనుగొనాలని అన్నారు. కళాశాల చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ సాంకేతిక విద్యార్థులు విషయ పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ నేర్చుకొని సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు చేయాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుతున్న విషయ పరిజ్ఞానమును ఆచరణలో పెట్టినచో సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రాజెక్టులు చేయవచ్చని, విద్యార్థి తాను నేర్చుకున్న విషయాన్ని వృధాగా పోనీయద్దని, విద్యార్థి యొక్క సమయము చాలా విలువైనదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ సాంకేతిక విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానమును, తమ సాంప్రదాయమును, ఐక్యతను కాపాడుకొనుటను ఎప్పుడు దృష్టిలో పెట్టుకోవాలని, వాటిని మరిచి పోవద్దని, సమాజమునకు మంచి చేయుటకు ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, డాక్టర్ సునీత, రాజు, అభిరామ్, సింధుజ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై మెరుపు దాడులు

- ఏడుగురు వ్యక్తులు అరెస్ట్.
- 30 వేల రూపాయల నగదు 7 సెల్ఫోన్ లు స్వాధీనం...



ఎల్లారెడ్డిపేట, మార్చి, 21, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో పేకాట స్థావరంపై సిరిసిల్ల టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడిచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు సాయంత్రం గొల్లపల్లి బస్టాండ్ లోని ఓ ఇంట్లో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుపడ్డారు. వారి వద్ద నుండి 30 వేల రూపాయల నగదు, 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పేకాటరాయుళ్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా సరే చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గోదాం యజమానుల కాంట్రాక్టర్ల శ్రమ దోపిడి పై లేబర్ కమీషనర్ కి ఫిర్యాదు

- రాష్ట్రమంతటా ఒకే పనికి ఒకే వేతనం కల్పించాలి
- హమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాజ్యం



జమ్మికుంట, మార్చి21( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో హమాలి సంఘం కార్మికులను శ్రమదోపిడికి యజమానులు కాంట్రాక్టర్లు గురి చేస్తున్నారని పనికి తగ్గ వేతనం అందించడం లేదని హైదరాబాద్ లోని లేబర్ కార్యాలయంలో అడిషనల్ లేబర్ కమిషనర్ గంగాధర్ కి మెమొరాండం అందజేశారు.. ..ఈ సందర్భంగా హమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాజ్యం మాట్లాడుతూ హమాలి కార్మికులను కాంట్రాక్టర్లు, గోదాం యజమానులు ఏ విధంగా కష్టనష్టాలకు గురి చేస్తున్నారో వివరించారు.. సమస్యల పరిష్కారానికి కమిషనర్ సమక్షంలో కాంట్రాక్టర్లకు,గోదాం యజమానులకు కలిపి ప్రభుత్వ అధికారులు ఉండేలా ఒక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరగా దానికి వారు సానుకూలంగా స్పందించి జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ల కు ఆదేశాలిస్తానని హామీ ఇచ్చారని సామ్రాజ్యం తెలిపారు.. అనంతరం కనీస వేతన సలహా మండలి చైర్మన్, సెక్రటరీ కి కూడా బోర్డు మీటింగ్ ల సమయంలో హమాలీ కార్మికుల విషయమై చర్చించి రాష్ట్రమంతటా ఒకే రకమైన పనికి ఒకే బరువైన బస్తాకు కామన్ రేట్ నిర్ణయించవలసినదిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం కార్మికులు పాల్గొన్నారు..

## నేడు చామన్ పల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం,

కరీంనగర్ రూరల్,మార్చి 21,ప్రజాజ్యోతి: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చామన్ పల్లి గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు,అవసరమైన వారికి వెంటనే ఆపరేషన్,చికిత్స చేసేలా చర్యలు చేపట్టనున్నామని ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని మెడిసిటీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు,గ్రామంలో ఉదయం 8 గంటలకు ఈ వైద్య శిబిరాన్ని బండి సంజయ్ ప్రారంభిస్తారు. సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిబిరంలో జనరల్ సర్జన్స్, ఈఎన్టీ, నేత్ర వైద్యులు, గైనకాలజిస్ట్, స్కిన్ స్పెషలిస్టులు హాజరవుతారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరం ఉన్న వారికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహిస్తారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో ఆపరేషన్, చికిత్స అవసరమైన వారికి ప్రత్యేక బస్సుల్లో మేడ్చల్ లోని మెడిసిటీ ఆసుపత్రికి తరలించి ఆపరేషన్ నిర్వహిస్తారు. రోగులకు అవసరమైన భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామని మెడిసిటీ యాజమాన్యం పేర్కొంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యే వారు తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, ఆధార్ కార్డులను వెంట తీసుకుని రావాలని కోరారు.